నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శనివారం 28 అక్టోబర్ 2023 : పేజీలు 11

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎస్పీ



**కడప బ్యూరో, మేజర్ న్యూస్:** సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతలి పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు , ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది మొత్తం 18 మంది బదిలీలు, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## ప్రజా సంక్షేమానికి
# మొదటి ప్రాధాన్యత
### - ఎంపీ అవినాష్ రెడ్డి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత నిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సింహాద్రిపురం మండలంలోని కసునూరు గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి సచివాలయం మరియు వైయస్సార్ విలేజ్ క్లినిక్లను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రారంభోత్సవాలకు సంబంధించి కసునూరు గ్రామానికి చేరుకోగా పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి ఘనస్వాగతాన్ని పలికారు . ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యరంగంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక మార్పులు తీసుకొచ్చి పేద ప్రజల ఆరోగ్యానికి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని వాటిలో భాగంగానే ఆరోగ్యశ్రీకి సంబంధించి అనేక వ్యాధులను ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చి మరియు అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో కూడా మిగతా 2లో

## స్పందన అర్జీలకు
# సత్వర పరిష్కారం చూపాలి
### -జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులకు సూచించారు. శుక్రవారం చిట్వేలి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీఓ రామకృష్ణారెడ్డిలు ప్రజల నుంచి స్పందన అర్జీలు స్వీకరించారు. రైల్వేకోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, మండలాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. చిట్వేలి మండలంలో చాలావరకు భూ సమస్యలు ఉన్నాయని ప్రజలందరూ తమ సమస్యలను అర్జీ రూపంలో తెలియజేసి వెంటనే పరిష్కరించుకోవచ్చునన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో



జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇకనుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రాకుండా మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. అధికారులు స్పందన అర్జీల పై ప్రత్యేక దృష్టి సాధించి బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వారికి మిగతా 2లో

# ఆర్‌ఆర్-5 లేఅవుట్‌లో అన్ని మౌలిక వసతులు
### - కలెక్టర్ గిరీష పిఎస్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** మంగంపేట ముంపు బాధితులకు కేటాయించిన అర్‌అర్-5 లేఅవుట్ అత్యంతసుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని కలెక్టర్ గిరిష పిఎస్ తెలిపారు. శుక్రవారం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట గ్రామ పంచాయతీ కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ ముంపు బాధితులకు కేటాయించిన ఆర్ ఆర్-5, మిగతా 2లో

## ప్రజా సంక్షేమం కోసమే
# గడప గడపకు మన ప్రభుత్వం
### -మున్సిపల్ ఇన్చార్జికి ఘనస్వాగతాన్ని పలికిన కౌన్సిలర్ భార్గవి

**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా 22వ,20వ,28 వార్డులో గడపగడప కార్యక్రమాన్ని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మరియు చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలను కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి గుల్జా బేగం శ్యామల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వాటిలో భాగంగా ఈ సచివాలయా మిగతా 2లో



## ప్రజా ఫిర్యాదులకు
# సత్వర పరిష్కారం చూపాలి
### - కలెక్టర్ వి.విజయ్ రామరాజు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ప్రజా ఫిర్యాదులను సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విజయ రామరాజు అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు ఎంపిడివో కార్యాలయంలో "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి స్పందన కార్యక్రమం జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో శ్రీనివాసులు స్థానిక సమస్యలకు స్థానికంగానే పరిష్కారం అందించేలా.. "మండల స్థాయి జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు మండల పరిషత్ కార్యాలయంలో.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి హాజరై.. ప్రజల తరపున సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 2లో





## ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

**(మొదటి పేజీ తరువాయి)**వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు కూడా వైద్య సేవలు అందించే చర్యల్లో భాగంగా వైయస్సార్ విలేజ్ క్లినిక్లను ప్రారంభించడం జరిగిందని, పరిపాలన సౌలభ్యం కోసం సచివాల వ్యవస్థను రూపొందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత గల వారికి ఇంటి వద్దకే చేర్చే విధంగా సచివాలయ వ్యవస్థ రూపొందించి పటిష్టంగా అమలు చేయడం జరుగుతోందన్నారు ఈ కార్యక్రమంలో పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి ,సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు ప్రసాద్, మరియు ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ర్యాలీ

**పీలేరు మేజర్ న్యూస్:** పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దురాక్రమణ, దాడుల కు నిరసనగా పీలేరు ముస్లిం మైనారిటీల జెఏసి ఆధ్వర్యంలో శుక్రవారం జెండమాను నుండి గాంధీ సర్కిల్ (క్రాస్ రోడ్డు) వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించినారు. నిరాశ్రయులైన ఇజ్రాయిల్ ను మానవతా దృక్పథంతో ఆశ్రయం ఇచ్చిన పాలస్తీయునుల పై ఇజ్రాయిల్ అవలంభిస్తున్న తీరును తప్పు పట్టారు. తదనంతరం పాలస్తీయునుల కొరకు దువా పాటించారు. ఈ కార్యక్రమంలో పీలేరు మసీదు ముత్తవల్లి లు, ఇమాములు, ముస్లిం యువత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు ఆదా చేయండి : ఏపీడి నందకుమార్ రెడ్డి



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి మండలంలో ఉపాధి హామీ పనులలో వర్షపు నీటి నిలువ కోసం రూఫ్ వాటర్ స్ట్రక్చర్ పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉపాధి హామీ ఏపీ డి నందకుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని కోటకొండ, గుండ్లపల్లి, రేణుమాకులపల్లి, పంచాయతీలలో నిర్మిస్తున్న రూఫ్ వాటర్ స్ట్రక్చర్ పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ రూఫ్ వాటర్ స్ట్రక్చర్ ల నిర్మాణాలతో పరిసరాల్లోని వృధాగా పోయే వర్షపు నీరు ఇందులో ఇంకి భూగర్భ జలాలు పెంపొందుతాయని తెలిపారు. అదేవిధంగా ఇంటి ఆవరణాలలో మ్యాజిక్ సో కిట్లు నిర్మాణాలతో ఇంటి ఆవరణంలోనే వర్షపు నీటి నిలువ అదేవిధంగా గ్రామానికి సంబంధించి వృధా నీరు పోయే చోట కమ్యూనిటీ సోకెట్లు నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇప్పటికే రూఫ్ వాటర్ స్ట్రక్చర్లు , కోటకొండ, గుండ్లపల్లి పంచాయతీలలో50 అడుగుల పొడవు వెడల్పుతో రూ50 వేలతో పూర్తిచేసి సత్ఫలితాలు సాధించామని ఇంకా పలుచోట్ల పనులు శరవేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. ఏంటి పరిసరాలలో నిర్మించే మ్యాజిక్ సోంకిట్లు ప్రతి ఒక్కరూ నిర్మించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు . ఆయన వెంట ఏ పి ఓ అంజనప్ప, ఇంజనీర్ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణ, నాగార్జున, శేఖరమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుకాల పూజలు



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కార్యనిర్వాహణాధికారి రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు శంకరయ్య స్వాములవారు భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో, నిమ్మకాయ, దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజ విశిష్టతను భక్తులకు వివరించి, భక్తులందరికి తీర్థ ప్రసాదాలను అందజేశామనీ ఆలయ ఈ.ఓ. రమణారెడ్డి తెలిపారు.

## టపాకాయల షాపుల ఏర్పాటుకు స్థల పరిశీలన

**పీలేరు మెజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం వ్యవసాయ మార్కెట్ల్ నందు టపాకాయల షాపులు ఏర్పాటు చేయడానికి అగ్నిమాపక శాఖ అధికారి షేక్ మస్తాన్ శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో 13 షాపులు మిగిలిన 2 షాపులను బోడంపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు టపాకాయలవిక్రయదారులు షాపు ఏర్పాటు చేసుకునేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా ఒక షాపుకు మరొక షాపుకు మూడు మీటర్లు వెడల్పు ఉండేలా చూసుకోవాలని,



షాపును ఎల్ ఆకారంలో ఏర్పాటు చేసుకోవాలని, ఒక షాపుకు ఇరువైపులా రెండు డ్రమ్ములు నీటితో నిలువ ఉంచాలని, అదేవిధంగా ప్రతి షాపు వద్ద రెండు ఇసుక బకెట్లు నిలువ ఉంచాలని ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు.

## ఆర్ఆర్-5 లేఅవుట్‌లో అన్ని మౌలిక వసతులు

**(మొదటి పేజీ తరువాయి)**లే అవుట్ ను రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, క్షేత్రస్థాయిలో విజిట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగపేట ముంపు బాధితులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. మంగంపేట గ్రామ పంచాయతీ కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ గ్రామాలలో గ్రామస్తుల కోరిక మేరకు లేఅవుట్లో అన్ని మౌలిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ లేఅవుట్ నందు సిసి రోడ్డు, డ్రైనేజ్, స్కూల్ బిల్డింగ్, ఎలెక్ట్రికల్, ప్లే గ్రౌండ్, బరియల్ గ్రౌండ్, పార్క్ తదితర మౌలిక వసతులన్నీ లేఅవుట్ లో కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని నెల రోజులలో రోడ్డు పనులు పూర్తి చేసి వాటర్ సప్లై ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడ నిర్మించే ప్రతి ఇంటికి అండర్ గ్రౌండ్ కరెంటు సదుపాయం కల్పిస్తామన్నారు. కాలనీ నందు విశాలమైన రోడ్లు, రోడ్డు కిరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేసి పచ్చదనాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఆర్చి నిర్మాణం ఆకర్షణీయంగా ఉండాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంగంపేటను స్పెషల్ కేస్ కింద తీసుకోవడం జరిగిందని ఈ కాలనీని ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై మంగపేట నిర్వాసితులతో సుదీర్ఘంగా చర్చించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మంగంపేట నిర్వాసితులకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగంపేట నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆర్ అండ్ ఆర్ 5 లేఔట్ నిర్మించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ లేఔట్ లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడం అవుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, తహసిల్దార్ పుల్లారెడ్డి, సర్వేయర్, ఏపీ ఎస్పీడీసీఎల్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సత్వర పరిష్కారం చూపాలి

**(మొదటి పేజీ తరువాయి)** జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. గ్రామ స్థాయి సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల వద్దకు పాలన క్షేత్ర స్థాయిలో ఎలా ఉంటుందో ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**(మొదటి పేజీ తరువాయి)** అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రతి బుధ, శు క్రవారం రెండు రోజులు ఒక్కొక్క మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ప్రజలందరూ స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైల్వే కోడూరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి పథకం అర్హులకు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. స్పందన కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరూ ఇక్కడికి రావడం జరిగిందని ప్రజలు తమ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు నన్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే 1902 టోల్ ఫ్రీ నెంబర్ కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చునన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ శిరీష, చిట్వేల్ సర్పంచ్ దండు లక్ష్మి, ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**ప్రాంతాల లోని వీదుల్లోని ప్రతి ఇంటి గడప కు వెళ్లి ప్రతి ఒక్కరి కుటుంబానికి జగనన్న ప్రభుత్వం లో జరిగిన మంచిని వైఎస్ మనోహర్ రెడ్డి ప్రజలకు తెలియచేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరిం చడం జరిగింది, కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, ఓతూరు రసూల్, కౌన్సి లర్లు పుష్ప వతి, కోడి రమణ, పార్నపల్లి కిషోర్,ఖాదర్ భాష,సిద్దయ్య,రవి,కో ఆప్షన్ చంద్రమౌళి, సచివాలయ కన్వీనర్ చంద్ర మౌళి,సోఫాల వీర, రాజేష్ నాయుడు,సంపత్, నగరిగుట్ట, మస్తాన్, నాగరాజు,వైఎస్ఆర్సీపీ నాయకులకు కార్యకర్తలు,అభిమానులు, మాజీ కౌన్సిలర్ లు,బూత్ కమిటీ వారు,సచివాలయ కన్వీనర్ లు,గృహ సారధులు, మెప్మా సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# వేరువేరు ప్రమాదాల్లో ఆరుగురికి తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి పోలీస్ సబ్ డివిజన్లోని బి.కొత్తకోట, కురబలకోట మండలాలలో శుక్రవారం జరిగిన వేరువేరు రోడ్డు ప్రమాదాలలో ఆరుగురు గాయపడ్డారు వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బైకు ఢీకొని ఒకే కుటుంబంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డ ఘటన కురబలకోట మండలంలో శుక్రవారం జరిగింది. మండలంలోని కోనంగివారిపల్లికి చెందిన రెడ్డిశేఖర్, కవిత తన కుమారులు రాజేష్, రెడ్డి వరప్రసాద్‌ను వెంట తీసుకుని మదనపల్లెకు బయల్దేరారు. మార్గమధ్యలో అంగళ్లు వద్ద కదిరి నుంచి వచ్చిన బైకు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ నలుగురిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అలాగే బి కొత్తకోట మండలంలో రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదాలు జరిగాయి ఈ ప్రమాదాల్లో మండలంలోని జనువువారిపల్లికి చెందిన సుబ్బరాయుడు భార్య శాంతమ్మ 50 కూలి పనులకు బి.కొత్తకోటకు వెళ్లి సాయంత్రం కుమారుడు బైకులో ఇంటికి వస్తుండగా జన్న వారి పల్లి వద్ద ఆటో ఎదురు రావడంతో అధిపతి తీవ్రంగా గాయపడింది. అలాగే అదే మండలం కంబాలపల్లి కు చెందిన వెంకటరమణ భార్య రామ్ అక్క 60, శుక్రవారం ఉదయం ఎంపీ కొత్తకోటకు కూలి పనులకు బైకులో వెళుతుండగా బైకు అదుపుతప్పి బి కొత్తకోట వద్ద కిందపడి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకుంది ఆమెను మదనపల్లికి తరలించి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో అక్కడ నుంచి తిరుపతికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు ఢీకొన్న వాహనాలు
## ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వ్యక్తికి గాయాలు..



**వల్లూరు మేజర్ న్యూస్:** కడప– తాడిపత్రి జాతీయ రహదారిపై పాపాగ్ని నది వద్ద ప్రమాదవశాత్తు వాహనాలు ఒకదాని కొకటి ఢీ కొన్న సంఘటన జరిగింది, శుక్రవారం జరిగిన ఈ సంఘటనలో ద్విచక్ర వాహనదారుని కాలు విరిగినట్లు వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న తెలిపారు, టాటా ఏసీ ని వెనక వైపున లారీ ఢీకొనగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు ఢీకొన్నట్లు తెలిపారు, ఈ ప్రమాదంలో టాటా ఏసీ బోల్తా పడింది, ద్విచక్ర వాహనం నడుపుతున్న ఎర్రగుంట మండలం టి సుంకేసుల గ్రామానికి చెందిన చందా శివగంగ రెడ్డి అనే వ్యక్తికి కాలు విరిగి తలపై గాయం కావడంతో 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు, ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అర్బన్ ఎస్ఐ నరసింహారెడ్డి. రాయచోటి డివిజన్ డిఎస్పి మహబూబ్ బాషా, అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు రాయచోటి పట్టణం చెక్ పోస్ట్ శివాలయం వద్ద పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, తదీతర వాహనాల రికార్డులను పరిశీలించారు. రికార్డులు సరిగా లేని వాహనదారులకు జరిమానాలు విధించి రికార్డులను క్రమబద్ధికరించుకోవాలని వారికి సూచించారు. అదేవిధంగా మత్తు పానీయాలు సేవించి నడిపిన వాహనదారులకు పోలీసు చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు బాధ్యత రహితం లేకపోవడమే ప్రమాదాలకు కారణమన్నారు. మద్యం సేవించి విచ్చలవిడిగా రోడ్డు పై వాహనాల నడపడం వల్లే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. అదే క్రమంలో ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ కూడా హెల్మెట్ ధరించాలని వారు సూచించారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలను దిగ్విజయం చేసిన అందరికీ కృతజ్ఞతలు
### - ఆర్యవైశ్య సంఘం కమిటీ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం నందు ఇటీవల ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని ఆర్యవైశ్య సంఘం కమిటీ పేర్కొంది. శుక్రవారం శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షులు ఓం ప్రకాష్,సెక్రటరీ దేవతా సతీష్,ట్రెజరర్ ఎస్. గిరిధర్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయం నందు శరన్నవరాత్రి ఉత్సవాలను ఈ ఏడాది అత్యంత బ్రహ్మాండంగా నిర్వహించడం జరిగిందన్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారు భక్తులకు వివిధ అలంకారాల్లో దర్శనమిచ్చారన్నారు. ఈ ఉత్సవాలు దిగ్విజయంగా ముగియడానికి ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘాలు ఎంతో దోహదం చేశాయన్నారు. ఇందుకు సహకరించిన భక్తులు,పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో ఆర్యవైశ్య సంఘం తరపున సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ప్రజాక్షేత్రంలో వైసీపీ కొట్టుకొనిపోతారు

**కొండాపురం మేజర్ న్యూస్:** కొండాపురం మండలం తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు చామల పద్మజ మాట్లాడుతూ నిన్నటి రోజున హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడునీ మాట్లాడిన తీరు చూస్తుంటే మాధవ్ కు మతిభ్రమించినట్లు ఉంది వాక్యానించారు. బాధ్యతాయుత ఎంపీ పదవిలో ఉండి ఒక సాక్షాత్తు ప్రతిపక్ష నాయకున్ని చస్తాడు వాక్యానించడం సరికాదన్నారు. ఇలాగే మాట్లాడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో మీ ఇల్లు ముట్టడించి మిమ్మల్లి అనంతపూర్ జిల్లా నుండి ఖచ్చితంగా తరిమికొడతాం పేర్కొన్నారు

# పేదల పెన్నిధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి
### -ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** పేదల పాలిట పెన్నిధి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాజంపేట ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జునరెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి మండలంలో వంగి మల్ల,దిగువ రాచపల్లి లలో సచివాలయాలు విలేజ్ క్లినిక్ లు రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు గ్రామంలో ఎమ్మెల్యే కి సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు రామోహన్ రెడ్డి మరియు. మధుసూదన్ రెడ్డి లు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల కోసం కృషి చేస్తున్నారన్నారు. పైసా ఖర్చు లేకుండా ఇంటి వద్దనే మందులు ఇచ్చి ప్రజల ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న అరోగ్య సురక్షనన్నారు. గతంలో జగనన్న సురక్ష అని ప్రజల అవసరమైన సర్టిఫికెట్లు పొందెందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టి మరల రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కొరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్ర ప్రజలు మంచి పాలన అందిస్తున్న వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని పది కాలాలపాటు మంచి ముఖ్యమంత్రిగా కొనసాగేలా మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల ఎంపీపీ, గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఎంపిడిఓ మల్లేశ్వరి మండల వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు మండలంలో ఉన్నటువంటి సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు వైద్య సిబ్బంది అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిసి లకు రాజకీయ అవకాశాలు కల్పించింది వైకాపానే
### -టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** బిసి లకు రాజకీయ అవకాశాలు కల్పించింది వైకాపానే అని టిటిడి బోర్డు మెంబర్ సిద్ధవటం యానాదయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన మాట్లాడుతూ వైసీపీ తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర నేడు ప్రొద్దుటూరు కు చేరుకునే సందర్భంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా వైసీపీ హయాంలో అభివృద్ధి చెందితే తమ రాజకీయ మనుగడకు ఇబ్బందనే ప్రతిపక్షాలు జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక కుట్ర పన్నుతున్నాయని, కానీ జగన్ ను తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలపై వుందని స్పష్టం చేశారు. పద్మశాలీ కార్పోరేషన్ ఛైర్మన్ జింకా విజయలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు వారి ఉనికిని చాటుకునే అవకాశమే లేదని, కానీ వారికి ఉన్నత పదవులు కల్పించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. బిసి నాయకులు రాగా నరసింహ రావు మాట్లాడుతూ బిసి లకు రాజకీయ అవకాశాలు కల్పించింది వైసీపీ నే అని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామాజిక సాధికార బస్సుయాత్ర జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**బిసి లను బ్యాక్‌బోన్‌గా మార్చిన వైసీపీ ప్రభుత్వం..**

బిసి లను బ్యాక్ బోన్ గా మార్చిన పార్టీ వైసీపీ అని ప్రొద్దుటూరు బిసి నాయకులు బండారు సూర్యనారాయణ పేర్కొన్నారు. బిసిల పక్షపాతిగా చెప్పుకొనే టిడిపి ప్రభుత్వంలో బిసి లకు సముచిత స్థానం కల్పించలేదని, కానీ వైసీపీ ప్రభుత్వ హయాంలో బిసి లకు కార్పోరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, టిటిడి బోర్డు లో వివిధ పదవులు కల్పించిందని వివరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని బిసి మహిళకు కేటాయించడం ఆనందకరమని, ఈ విషయంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి బిసి ల పైన వున్న అభిమానం అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార యాత్ర సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** శనివారం పట్టణంలో జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా శివాలయం సర్కిల్ నందు జరగబోయే సభాస్థలిని శుక్రవారం సామాజిక సాధికార బస్సు యాత్ర కో–ఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలసీల రఘురాం శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పరిశీలించారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.





## 13 మద్యం బాటిళ్లు స్వాధీనం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల పట్టణం రంపాడు రోడ్డు నందు ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్న కోటపాటి సంజీవ రాయుడు అను అతనిని పోరుమామిళ్ల ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి తన సిబ్బందితో కలిసి పట్టుకొని అతని వద్ద నుండి 13 మద్యం బాటిల్లను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఆరోగ్యం

**- ఎంపీడీవో గంగయ్య**



**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి మండలంలోని అద్దవారిపల్లి గ్రామపంచాయతీ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో గంగయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, వ్యాధి గ్రస్తులకు దాదాపు 150 మందికి 7 రకాల ఉచిత పరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన చికిత్సలు చేయించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలు వ్యాధిగ్రస్తులు ఎక్కడో హాస్పిటల్ కి వెళ్లి సుదూర ప్రాంతాల్లో అధిక ఖర్చులు వెచ్చించి వ్యాధి నిర్ధారణ కొరకు కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దకే వైద్యం అందించి, ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స చేయించడం ఎంతో గొప్ప వరమని ఇవన్నీ జరగాలంటే జగనన్నే రావాలని 2024లో జరుగు ఎన్నికలలో మళ్లీ వైసీపీకే ప్రజలు పట్టం కట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా లోక వర్ధన్, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ సర్పంచ్ గంగయ్య, మాజీ సహకార బ్యాంకు చైర్మన్ తిమ్మారెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ శ్రీకర్ రెడ్డి, వైద్యులు, వాలంటీర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలి కలెక్టర్ వినతి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మన అగ్రిగోల్డ్ బాధితుల తరపున దాదాపు 40 అర్జీలు ఇచ్చి కలెక్టర్ కి మన అగ్రిగోల్డ్ సమస్య గురించి వారికి తెలియంజేయండం జరిగింది. ఈ అగ్రిగోల్డ్ సమస్య గురించి స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి, వైయస్సార్ అగ్రిగోల్డ్ బాసట కమిటీ హనుమంతు రెడ్డి కి తెలియజేసి వారి చేతుల మీదగా కలెక్టర్ కి కూడా అర్జీలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తాను. కోర్టు లో బాండ్లు ఎన్ని ఇచ్చారు ఎంత అమౌంట్ పడినది ఇంకా ఎంత బాండ్ల కు అమౌంట్ పడాల్సినది దీని వివరాలు అన్ని మీరు నవంబర్ 15 తర్వాత నన్ను కలవండి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

**రాయచోటి, మేజర్ న్యూస్:** కేవలం ఒక సంవత్సరం కాలవ్యవధిలో ప్రత్యర్థులపై సరికొత్త వ్యూహాలతో, ఎత్తు గడలతో చిత్తుచిత్తు చేసి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాలు సాధించి పెట్టారని దీంతో పార్టీ శ్రేణులలో, కార్యకర్తలలో ఉత్సాహం మరింత పెరిగిందన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పదవి బాధ్యతలు స్వీకరించి నేటికీ సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ శుక్రవారం తమ కార్యాలయంలో మైనార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని ఆనందంగా, ఏఐసిసి అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాబోయే 2024 సంవత్సరంలో సోనియా గాంధీ నేతృత్వంలో, ఖర్గే సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా ఎన్నో విజయాలు సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్,రాజస్థాన్,చతిస?డ్,మిజోరం,జరగబోతున్న ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ఈ సందర్భంగా జోస్యం చెప్పారు. రాబోయే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని , కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఈ దేశ ప్రధానమంత్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు ఎస్. దర్బార్ భాష, జిల్లా మైనార్టీ సెక్రటరీ యహియాబాష, హబీస్, అష్రఫ్, జిలాన్ భాష తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే జగనన్నకు చెబుదాం ఉద్దేశం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు హాజరైనారు జిల్లా కలెక్టర్ గిరీష్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రవేశపెట్టినదని అందుకోసం అధికార యంత్రాంగం మొత్తం ఈరోజు చిట్వేలి మండలంలో పనిచేస్తున్నామని ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీకి బాధ్యత వహించిన అధికారులపై తక్షణమే చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్డీవో కూడా సాయంత్రం వరకు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం ప్రవేశపెట్టి జిల్లా అధికార యంత్రాంగాన్ని కూడా మండల స్థాయికి పిలిపించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలియజేయడం జరిగింది ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కొరత మండలంలో ఆట స్థలము మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పోలోపల్లిలో అవినీతి జరిగినట్లు గ్రామ ప్రజలు జగనన్న చెబుదాం కార్యక్రమంలో అర్జీలు సమర్పించారు ఎక్కువగా నిరుపేదలు అసైన్మెంట్లో భూములు కావాలని అర్జీలు ఇవ్వడం జరిగింది చిట్వేలికి బరేల్ గ్రౌండ్ లేదని బరేల్ గ్రౌండ్ను ఏర్పాటు చేయాలని సమాజ సేవకులు కలెక్టర్ గారికి విన్నవించారు రంప వారి పల్లి హరిజనవాడ నుండి ఏడు సంవత్సరాల నుంచి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ ఇళ్ల కోసం తిరు గుతున్నామని తమరైన తమకు ఇళ్లస్థలాలు చూపించాలని అర్జీలు ఇవ్వడం జరిగింది దాదాపు జగనన్నకు చెబుదాం కార్యక్రమం లో 150 కి పైగా అర్జీలు వచ్చాయని ఎంపీడీవో తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ సుకుమార్ రెడ్డి చిట్వేలి మండలం వైసీపీ కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి చిట్వేలు మండల వైసీపీ సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ మండల ఎంపీపీ చంద్ర చిట్వేలి మండల ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి లింగం లక్ష్మీకర్ తిమ్మాయి పాలెం సర్పంచ్ బాలురాజు కుంట సచివాలయ కన్వీనర్ మాదిలేని కనకరాజా మాలమరిపురం సర్పంచ్ ఈశ్వరయ్య జిల్లాస్థాయి మండల అధికార యంత్రాంగము సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు భారీ స్థాయిలో పాల్గొన్నారు వీరందరికీ మధ్యాహ్నం చెవ్వు శ్రీనివాసుల రెడ్డిరెడ్డి భోజన వసతులు కల్పించడం జరిగింది.

# తహసిల్దార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మండలంలో ని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సోములవారి పల్లె నాలుగవ సచివాలయం పరిధి లోని పెన్నానగర్ దోబీఘాట్ నాగేంద్ర నగర్ ఆయిల్ మిల్ ఏరియా ప్రజలకు వికాస్ హైస్కూలు వద్ద మండల తహసిల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియెగం చేసుకోవాలని యం.పి.పి. సానబోయన శేఖర్ యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ రెడ్డి తెలిపారు.ఈ వైద్య శిబిరంను జిల్లా డీ.యం.అండ్. హెచ్ ఓ డా. నాగరాజు విజిట్చేసి పర్యవేక్షించారు. డా.నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారంవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని దోమల నివారణ చర్యల ను చేపట్టాలని తద్వార జ్వరాలు రాకుండ ఉంటాయని ముందు జాగ్రత్త లను తీసుకోవాలని కోరారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్య శ్రీ యాప్ ను మెబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరం లో 572 మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు డా. శ్రీనివాస్ డా.మహాలక్ష్మి డా.జరీనా డా.హూ సేన్ భాష, కంటి వైద్యులు తేజ కార్య క్రమంలో సేవలను అందించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ శివప్రసాద్ రెడ్డి ఎపిడమాలజిస్ట్ డా.ఖాజామొహిద్దీన్ యం పీ టీ సీ సుభాష్ చంద్రబోస్ ఏయంఓ వెంకట రెడ్డీ హెచ్ఈ వెంకటేశ్వర్లు హెచ్ఈ ఓ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి హరినాథ్ నూర్ అహ్మద్ వీఆర్వో శివరాం సుబ్బరాయుడు సీహెచ్ఓ క్రిష్ణమ్మ హెచ్ఈ శోభరాణి సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్, చంద్ర కళ ,ఐసీడీయస్ సూపర్ వైజర్ ఈశ్వరి ఆరోగ్య సిబ్బంది శ్రీధర్ నరసింహ దీప్తి సుబ్బయ్య ఆరోగ్య మిత్ర కెజియా. డీఈఓ దేవరాజ్ ప్రసన్న, ఆరోగ్య సిబ్బంది చంద్రశేఖర్ లక్ష్మినారాయణ. శ్రీనివాస్ ఆషా కార్యకర్త లు, కరుణ చంచమ్మ సాలమ్మ శ్రదేవి సాలమ్మ విజయ అనూరాధ మేరి అంగన్ వాడీ కార్యకర్త లు షర్మిల జయలక్మీ, రాజమ్మ,వాలంటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దస్తగిరి స్వామి జ్ఞాపికల ప్రదర్శన





## -ఘనంగా గార్మి షరీఫ్ పండుగ

## -1000 మంది భక్తులకు అన్నదానం ..

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** దస్తగిరి స్వామి గార్మి షరీఫ్ పండుగ సందర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టణంలోని జామియా మసీదులో దస్తగిరి స్వామి పవిత్ర జ్ఞాపికలను భక్తులకు సందర్శన నిర్వహించినట్లు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్షా సాదిక్ పాషా ఖాద్రిపేర్కొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ భక్తితో దస్తగిరి స్వామిని కొలిచి ఎలాంటి కోరికలు కోరుకున్న వారి కోరికలు కచ్చితంగా తీరుతాయని ప్రజల నమ్మకం అని తెలిపారు. అంతేకాకుండా దస్తగిరి స్వామిని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో కొలుస్తారని, ఎలాంటిఅనారోగ్య సమస్యలు ఉన్నా దస్తగిరి స్వామిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించబడతాయని తెలిపారు. సందర్భంగా గురువులు సయ్యద్ షా ఖాద్రి మరియు గురువులతో కలిసి దస్తగిరి స్వామి పవిత్ర జ్ఞాపికలకు ప్రత్యేక ఫాతిహా నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదర సోదరీమణులు, తాము జీవిత కాలంలో చేసినతప్పులు మన్నించి సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు అసద్ పాషా ఖాద్రి, పీఠాధిపతి సోదరులు, కుటుంబీకులు, ముస్లిం సోదర సోదరీమణులు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలోని అన్ని హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్

– ప్రతిపక్షపార్టీల తప్పుడు మాటలను విని మోసపోవద్దు – మదనపల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మేనిఫెస్టోలోని అన్ని హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డేనని,వైసీపీపై అబద్దాలు వల్లెవేయడం టిడిపికి అలవాటుగా మారిందని ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక పెంచుపాడు రోడ్డు,రవీంద్రనాథ్ ఠాగూర్ పాఠశాల వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం 15 వార్డు కౌన్సిలర్ పాకాల శంకరమ్మ హరిల ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షపార్టీ తప్పుడు మాటలను విని ప్రజలెవ్వరు మోసపోవద్దని సూచించారు.రాష్ట్రానికి మంచి చేసిన వ్యక్తి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని,రానున్న ఎన్నికల్లో వైకాపాకు ఓటు వేసి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.ఎన్నికల్లో చెప్పిన హామీలను 90 శాతానికి పైగా అమలు చేయడంతోపాటు మంచి చేసిన వ్యక్తి అని కితాబునిచ్చారు.ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం గురించి ఆనాడు స్వర్గీయ వైఎస్సార్ ఆలోచిస్తే,అయన తనయుడుగా నేడు ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గంలో ఇప్పటికే 15 వేల ఇండ్లు ఇవ్వగా,త్వరలో మరో 6 వేల ఇండ్లు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.వార్డు కౌన్సిలర్ పాకాల శంకరమ్మ హరిలు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యసమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారం చేసే దిశగా ఉచితంగా వైద్యసేవలను అందించడం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష అని పేర్కొన్నారు. రానున్నఎన్నికల్లోప్రజలకుప్రభుత్వం చేసిన మంచిని గుర్తించి,రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డిని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే నవాజ్ బాషాను ఆశీర్వదించాలని కోరారు.మునిసి పల్ కమీషనర్,ఏఈ శిరీష,16వార్డుకౌన్సిలర్‌పి.రాజేష్,కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్, ఎస్.వి.రమణ,వెంకట శివారెడ్డి, శ్రీనివాసులు,రహీం,భాను ప్రకాష్,రేణుకమ్మ,కో–ఆప్షన్ మెంబర్ శారదమ్మ,క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు జాన్ బాబు,వైఎస్సార్ సీపీ కార్మిక విభాగం షరీఫ్, జేసీఎస్ ఇంచార్జి బావాజాన్ మరియు వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం కోసమే సిఎం జగన్ పాలన

– కుమ్మరాంపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

– అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే వైకాపా ధ్యేయం




**వేంపల్లె మేజర్‌న్యూస్:** జనం కోసమే సిఎం జగన్ పాలన లక్ష్యమని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ లు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుమ్మరాంపల్లి గ్రామంలో తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగన్ పాలన అందరికీ ఆదర్శంగా, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ప్రజారోగ్య దృశ్య ప్రజల వద్దకే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో కావాల్సిన వైద్య సేవలు అందిస్తూ..ప్రజాసంక్షేమమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం సుపరిపాలన కొనసాగుతోందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి పట్ల చిత్తశుద్ధి కలిగిన సిఎం జగన్ అని అన్నారు. 98 శాతం మేర ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వంగా వైకాపా అని చెప్పారు.అర్హతేప్రామాణికంగా సంక్షేమ ఫలాలతో పాటుఅభివృద్ధే లక్ష్యంగా సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్షనుసద్వినియోగం చేసుకోవాలని, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి సోమశేఖర్ రెడ్డి, సర్పంచ్ మునేష్, మాజీ సర్పంచ్ రామాంజనేయులు రెడ్డి, ఉపసర్పంచ్‌మల్లేష్, స్పెషలిస్ట్ డాక్టర్లు స్వాతిసాయి, లక్ష్మిప్రియ,మమతప్రియ,పూజిత, ఆనంద్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో లయన్స్ క్లబ్ సభ్యులు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక లయన్స్ క్లబ్ టౌన్ ప్రెసిడెంట్ మురహరి జగదేశ్వర రావు సారధ్యంలో శుక్రవారం పట్టణంలోని అమ్మా నాన్న వృద్ధాశ్రమం,విజయేశ్వరి వృద్ధాశ్రమం, విశ్వప్రేమ వృద్ధాశ్రమం, వికాస్ విహార్ స్కూల్ బుద్ధిమాంద్య, వికలాంగులు పాఠశాలలో బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదేశ్వర రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లయన్స్ క్లబ్ తరుపున ఇంకా పలు సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. డిస్టిక్ లయన్స్ క్లబ్ కో– ఆర్డినేటర్ నిచ్చెన మెట్ల సత్యనారాయణ, లయన్స్‌క్లబ్‌వైస్‌ప్రెసిడెంట్‌చిట్టెంరమేష్,కార్యదర్శి కామేశ్వరరావు, పాల్గొన్నారు.

# ప్రజలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం

– చింతకుంట సర్పంచ్ కె.వీరారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటికి వెళ్లి అనారోగ్యబారిన పడినవారి వివరాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలకు వరమని చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చింతకుంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గుర్తించిన అనారోగ్యులకు గుర్తింపు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె.వీరారెడ్డి, తహశీల్దార్ రామకుమారి, ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి లు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పైసా ఖర్చు లేకుండా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఉచితంగా మందులు అందజేయడంతో పాటు ఎంత వ్యాధి అయినా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దేశంలోనే ఆదర్శంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని చేపడితే తండ్రి స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష ఆరోగ్య పథకాన్ని ప్రారంభించి అనారోగ్యంతో ఉన్నవారిని ఆరోగ్యవంతులుగా చేసేందుకు జల్లెడ పట్టి వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ కె. సమీరా, డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి, ప్రత్యేకంగా వచ్చిన వైద్యులు డాక్టర్ దీపక్ టోని,డాక్టర్ శ్రీను పాల్గొని 574మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మాత్రలు అందజేశారు . గత పది రోజుల నుంచి చింతకుంట సచివాలయం లోని గ్రామాలలో ఇంటింటికి సిహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి, ఏఎన్ఎం రామలక్ష్మమ్మ, సుజాతమ్మ లు కలిసి ఇంటింటికి వెళ్లి బిపి, షుగర్, తదితర వ్యాధులకు పరీక్ష నిర్వహించారు. ఐసిడిఎస్ గుడిపాడుసెక్టార్ సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారం స్టాల్ ను అధికారులు తిలకించారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఖాదర్ బాషా కో ఆప్షన్ నెంబర్ ఖాదర్ బాషావైసిపి నేతలు వీర శేఖర్ రెడ్డి, కోగటంసుధీర్‌రెడ్డి,పంచాయతీకార్యదర్శి వెంకటేశ్వర్లు విఆర్ఓ దేవా, సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైకాపా బస్సు యాత్ర హాస్యాస్పదం

– డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వైకాపా సామాజిక సాధికార బస్సు యాత్ర చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంద ఎలుకలను తిన్న పిల్లి కాశీయాత్ర చేసినట్లుగా వైకాపా వైఖరిని తప్పు పట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లోని పేదలకు వైకాపా ప్రభుత్వం అనేక విధాలుగా అన్యాయం చేసిందని ఆరోపించారు. అమరావతి ప్రాంతానికి చెందినఎస్సీరైతులకు బేడీలువేసి ఎస్సీ,ఎస్టీ చట్టం కింద కేసులు పెట్టిందన్నారు. ఆయా కార్పొరేషన్లకు నిధులు లేక ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యారన్నారు. విద్యుత్, బస్సు,నిత్యావసరసరుకులధరలు పెంచడం ద్వారా జగన్ పాలనలో బలహీన వర్గాల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందన్నారు. 68 ఏళ్ల కిందటే దళిత వర్గానికి చెందిన సంజీవయ్యను ముఖ్య మంత్రిగా, ఏఐసిసిఅధ్యక్షునిగాకాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. సామాజిక సాధికారత పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి పదవి లేదా వైకాపా అధ్యక్ష పదవిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రకటించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# నక్కలదిన్నె తాండలో పోలీసుల కార్డెన్ సెర్చ్

రికార్డులు లేని వాహనాలు స్వాధీనం – మదనపల్లి డీఎస్పీ కేశప్ప వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం 25వ వార్డు నందు శుక్రవారం ఉదయం నక్కలదిన్నె తాండలో డియస్పీ కేశప్ప ఆధ్వర్యంలో ఎస్ ఈబితో కలసి సంయుక్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ సహకారాన్ని ఈ సందర్భంగా డియస్పీ అభినందించారు.ప్రజల్లో గడిచిన ఏడాది కాలంలో చాలా మార్పు వచ్చిందని డియస్పికితాబునిచ్చారు.నాటుసారాఅమ్మకాలపైననిఘా ఉంచడంతో పాటు, రికార్డులు లేని వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా వ్యభిచారం జరుగుతోందని వస్తున్న సమాచారంపైన ఆరా తీశారు.అదేవిధంగా తమ పరిధిలో ఎక్కడైనా తాండాలలో అక్రమంగా సారా అమ్మకాలు,తయారీజరిగినచట్టపరంగాచర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.గడిచిన 9నెలల కాలంలో 8సార్లు తనిఖీలు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు.తాలూకాసీఐసత్యనారాయణ,ఎస్.ఐలుహరిహర ప్రసాద్, గాయత్రి,లోకేష్‌రెడ్డి,రామాంజనేయులు,రవీంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా వైద్యం అందించడమే

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం రెండవ సచివాలయం నందు శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ స్థానిక సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆరోగ్యానికి సంబంధించి ఎక్కువ నిధులను కేటాయించి సామాన్యులకు కూడా వైద్యం అందుబాటులో ఉండే విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు అలాగే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా ప్రతి ఇంటికి డాక్టరు గ్రామాల్లో తిరిగి వారికి సంబంధించినటువంటి ఏమైనా జబ్బులు ఉంటే మందులు ఉచితంగా ఇవ్వడం ఇంకా ఆపరేషన్ సంబంధించి ఏమైనా జబ్బులు ఉంటే వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు ఆపరేషన్ చేయించిన తర్వాత వారికి 5000 రూపాయలను ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు కావున మరల 2024 లో జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు కోరారు



# స్కూల్ ఎడ్యుకేషన్ కమిషన్ ఉత్తర్వులను అమలుపరచాలి



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 17వ తేదీన విజయవాడలో స్కూల్ ఎడ్యుకేషన్‌కమిషన్,ప్రైవేట్‌విద్యాసంస్థలయాజమాన్యాలతో జరిగిన సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న ప్రవేట్ టీచర్లు , నాన్ టీచింగ్ సిబ్బందికి న్యాయపరంగా బ్యాంకు ఖాతాల ద్వారా జీతాలు ఇవ్వాలని, ఆరోగ్య బీమా చెల్లించాలని, ఎటువంటి ముందస్తు అను మతి లేకుండా సిబ్బందిని తొలగించకూడదని, అకాడమిక్ క్యాలెండర్ ప్రకా రం ప్రభుత్వంసెలవులుమంజూరుచేయాలని, ఈ విధంగా రావలసిన హక్కులను కచ్చితంగా అమలుపరిచే విదంగా విద్యాశాఖ అధికారులైన, ఆర్ జేడీలు,డీఈవోలు,చర్యలుతీసుకోవాలనిస్పష్టమైనఉత్తర్వులు ఇవ్వడం జరిగి నది. కాబట్టి వాటిని అన్ని జిల్లాలలో కచ్చితంగా అమలుపరచాలని ప్రవేట్ టీచర్స్‌లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంటా వెంకటయ్య యాదవ్ డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ప్రైవేట్ కంప్యూటర్ అధ్యాపకులు శ్రీనివాసుల రెడ్డి ,కామర్స్‌అధ్యాపకుడు మరియదాస్ మొదలగు ప్రవేట్ లెక్చరర్స్ పాల్గొన్నారు

# వైసిపి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా శంకర్ నాయక్...



**తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండల వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా ఆర్ఎన్ తాండా కు చెందిన శంకర్ నాయక్ ఎన్నికైనట్లు జిల్లా వైకాపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షుడుగా శివ నాయక్, సెక్రటరీగా శివ నాయక్, జాయింట్ సెక్రటరీగా తులసి నాయక్ ఎన్నికయ్యారని భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ మాకు ఈ పదవులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాదరెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాకర్ రెడ్డి ఆశయ సాధనకోసంభవిష్యత్తులోపార్టీమూడుపువ్వులు ఆరు కాయలుగా విరజిల్లడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. వారి ఎంపికపై ఎంపీపీ అడ్వకేట్ శంకర్ నాయక్,గంగిరెడ్డిపల్లిసర్పంచ్ తులసినాయక్, భద్ర నాయక్, ఒకే లే నాయక్, రవి నాయక్, వైకాపా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# మేరా మట్టి కలశంతో ఢిల్లీకి తరలివెళ్లిన డాక్టర్ ఎ.ఆర్.సురేష్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట నుండి సేకరించిన మట్టి కలశాలను అందుకున్న డాక్టర్ ఏ.ఆర్.సురేష్ వాటిని డిల్లీ తీసుకువెళ్ళి ప్రదానమంత్రి నరేంద్ర మోడీకి అందించడానికి మదనపల్లె నుండి బయలుదేరివెళ్ళారు. ఈసందర్భంగాబిటికళాశాల ఎన్.సి.సి విద్యార్థులు, హెూప్ హైస్కూల్ ఎన్.సి.సి విద్యార్థులు,యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు మదనపల్లె శ్రీకృష్ణ సర్కిల్ వద్ద కలశాలు అందించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక స్థూపనిర్మాణానికిదేశంలోమట్టిని సేకరించి వాటిని డిల్లీకి చేర్చి ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా నిర్మాణానికి భూమిపూజ చేయడం జరుగుతుందనితెలిపారు. మదనపల్లెనుండియూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు,క్లబ్ నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ డాక్టర్ ఎ.ఆర్.సురేష్ మదనపల్లెనుండికలశాలుతీసుకువెళ్ళడంఎంతోగర్వంగావుందని వెల్లడించారు.

# ఘనంగా వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

– పేద విద్యార్థిని పి.భవానికి ఉచితంగా ల్యాప్ ట్యాప్ వితరణ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వెలుగు ప్రత్యేక పాఠశాల ఆవరణంలో వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా అంగళ్లు విశ్వం కళాశాల నందు డిగ్రీ పూర్తి చేసిన పేదవిద్యార్థి పి.భవాని ప్రతిభను గుర్తించి ఉచితంగా ల్యాప్ టాప్ ను అందజేశారు. అదేవిధంగా బధిరులకు ఉచితంగా హియరింగ్ హెడ్స్ ను అంద జేయడం జరిగింది. వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా,బి.కొత్తకోట మండలం,బండారువారిపల్లి గ్రామ పంచాయతీ,పెద్దపల్లిలో నివాసం వుండే వ్యవసాయ కుటుంబీకులు అయిన పి.నాగరాజు జయమ్మల కుమార్తె పి.భవాని అంగళ్లులోని విశ్వం కళాశాల నందు డిగ్రీ పూర్తి చేసిన పేద విద్యార్థికి ల్యాప్ టాప్ ను అందజేశారు. అదే విధంగా పచ్చిపాలవాండ్లపల్లిలో నివాసం ఉంటున్న రమేష్ నాయుడు కుమార్తె యం. జస్మిత (4) (బధిరురాలు), వెలుగు సిబ్బంది అయిషా (బధిరురాలు) చిత్తూరు జిల్లా కొత్తపల్లిలో నివాసముంటున్న తాటిగుండ్ల వెంకట రమణా రెడ్డి (వృద్ధుడు)లకు హియరింగ్ హెడ్స్‌ను అందజేశారు. అలాగే మదనపల్లిలో ధాత్రి ఫౌండేషన్ కు లెర్నింగ్ కిట్లను అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లా డుతూ తన జన్మదిన వేడుకలను పునస్కరించుకొని సేవాకార్యక్రమంచేయడం తనకెంతో ఆనంద దాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోదరుడు యం. ఉదయ్‌కుమార్ రెడ్డి,కుటుంబ సభ్యులు,స్నేహితులు,వెలుగుకన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి, సోషల్ వర్కర్ యం.గీత,వెలుగు సిబ్బంది, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు సిసి రోడ్డుకు భూమి పూజ



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ నారాయణరాజుపోడు ఎస్టి కాలనీకి ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు గ్రామస్తులకు ఇచ్చిన హామీ ఇచ్చిన ప్రకారం శుక్రవారం ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు సీసీ రోడ్డు నిర్మాణానికి జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఎంపీటీసీ జనార్ధన్ రాజు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గిరిజన నాయకులు పాలెం కోట చంద్రయ్య ,గృహ సారధులు లక్ష్మయ్య సుబ్బరాయుడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

– టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో ఈ ఏడాది వర్షాలు లేక ప్రజలు, రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటికి కూడా భవిష్యత్తులో కష్టాలు ఎదుర్కోవాల్సిన దుస్థితి వస్తుందన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకునే పరిస్థితి లేదు అన్నారు. ఇంతవరకు కరువు మండలాలుగా ప్రకటించకపోను కనీసం నిధులుకూడా కేటాయించలేదని అయన తెలిపారు. కరువు తీవ్ర స్థాయిలో ఉన్న రాష్ట్రం నుంచి అధ్యయనం చేసేందుకు ఒక బృందం గానీ, వ్యవసాయ అధికారులు కానీ వచ్చిన దాఖలాలు లేవని కరువు తీవ్రస్థాయిలో విజృంభిస్తున్న కనీసం ఎమ్మెల్యేలు ఎంపీ కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లాలన్న కనీస జ్ఞానం కూడా లేని వీరికి ఎందుకు ఓట్లు వేశామా అని ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. గతంలో జూన్, జూలైలో అధ్యయన బృందాలు వచ్చి కరువును పరిశీలించి నివేదిక ఇచ్చి కరువు ఎదుర్కునేందుకు రైతాంగానికి నిధులు కేటాయించేది. వైయస్సార్ పార్టీ ప్రభుత్వం వచ్చాక ఇంత తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఎప్పుడూ లేవు..కరువును ఎదుర్కొనే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదు. చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి ఆయన బయటకు రాకుండా ఢిల్లీలో వున్న, రాష్ట్రంలో ఉన్న లాయర్లకు డబ్బులు ఇచ్చేందుకు నిధులు ఉన్నాయి...కానీ కరువు రైతులకు నిధులు కేటాయించేందుకు మాత్రం పాపం ఒక్క రూపాయి కూడా లేదు..సీఎం సొంత జిల్లాలోనే ఈ విధంగా ఉంటే, మన రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రజలుఅర్థంచేసుకోవాలి. ఇప్పటికైనారాష్ట్ర ప్రభుత్వంకేంద్రాన్నిరిక్వెస్ట్‌చేసుకుని నిధులు కేటాయించేందుకుచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు

# అందుబాటులో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** పట్టణంలోసచివాలయం4 పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమ శిబిరంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అందుబాటులో అన్నీ రకాల వ్యాధులకు, అబ్బురు పరిచే విధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలీ చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్ నాగేంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, సర్పంచ్ శివయ్య,ఉపసర్పంచ్ శివసాయి,జెడ్పిటిసి రత్నమ్మ, పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్, వార్డ్ మెంబెర్ నాగేశ్వర్ రావ్, రమణ, శివయ్య,ఈఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ నాగార్జున, మరియు వైద్యధికారులు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వరి పంట తెగుళ్లను పరిశీలించిన వ్యవసాయ అధికారి...



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని చెన్నుపల్లె సింగరాయపల్లె లింగారెడ్డి పల్లె వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి షరీఫ్ వరి రైతులతో మాట్లాడుతూ వానాకాలంలో సెప్టెంబర్ నుండి నవంబర్ వరకు ఈ సుడి దోమ ఎక్కువగా ఆశిస్తుంది. పిల్ల, పెద్ద దోమలు నీటి పైభాగం లో దుబ్బుల మొదళ్ళ దగ్గర వుండి రసం పీల్చడం వలన పైరు లేత పసుపు వర్ణంలోకి మారుతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలో నీటిని గమనిస్తే తెట్టులాగా తేలియాడుతూ కనబడుతుంది. పైరు సుడులు సుడులుగా వలయాకారంలో ఎండిపోతూ ఉంటుంది. దీనినే హాపర్ బర్న్ అంటారు. ఉధృతి ఎక్కువైతే పొలం ఎండి పోయి పడిపోవడం, తాలు గింజలు ఏర్పడడం జరుగుతుంది. పిలక దశలో దుబ్బుకు 10-15, అంకురం నుండి ఈనిక దశల్లో దుబ్బుకు 20-25 దోమలు గమనించిన వెంటనే సస్యరక్షణ చేపట్టాలి. తొలిదశలో ఎసిఫేట్ 75 యస్.పి 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే డైనోటేఫ్యూరాన్ 0.4 గ్రా. లేదా బ్యూప్రొఫెజిస్ 1.6 మి.లీ. లేదా పైమెట్రోజైన్ 0.6 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగుమందులు పిచికారి చేసే ముందు పొలంలో నీటిని తగ్గించి మొక్కల మొదళ్ళపై పడేట్లు పిచికారి చేస్తే మంచి ఫలితా లుంటాయి. ఆయన రైతులకు తెలియజేశారుఈ కార్యక్రమంలో రైతులు ఆర్‌బికే సిబ్బంది కుమార్ ముని కుమారి పాల్గొన్నారు



సమీక్షా సమావేశం మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటేష

## తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

– పులివెందుల ఆర్డీఓ వెంకటేషు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలని పులివెందుల ఆర్డీఓ వెంకటేషు బిఎల్‌ఓ లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఓట్ల మార్పులు, చేర్పులపై బిఎల్‌ఓ లకు ఆర్డీఓ పలు దిశానిర్దేశాలు సూచించారు. ఆయన మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతిపౌరుడుఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందని, ఓటర్ల జాబితా సిద్ధం చేయడంలో బూత్ లెవల్ అధికారుల(బిఎల్‌ఓ)తో పాటు ఈ ప్రక్రియ పాల్గొనే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలుతెలుసుకోవాల్సినఅవసరం ఉందన్నారు. ఓటు ద్వారానే స్వేచ్ఛ హక్కులు పొందుతున్నామని, అలాంటి హక్కు కల్పించడానికి బిఎల్‌ఓ లు కీలకమైన బాధ్యత వహించాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు, చేర్పులుచేయటానికిఫారం-6,7,8లో దర ఖాస్తులు తిసుకొనివాటిని పరిశీలించి సరైన నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీతహసీల్దార్‌జగదీష్‌బాబు, వేంపల్లె తహసీల్దార్ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, చక్రాయిపేట తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, బిఎల్‌ఓ లు పాల్గొన్నారు.

## మహిళలకు కాస్త ఆసరా కల్పించడమే ముఖ్య ఉద్దేశం



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** పట్టణ మహిళలకు ఆసరా కల్పించడమే ముఖ్య ఉద్దేశమని మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు శుక్రవారం ఉప్మా కార్యాలయంలో ఆమె మాట్లాడుతూపట్టణ మహిళల ప్రగతికి తోడ్పాటు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి కార్యక్రమాలోఆర్థికంగా కాస్త ఆసరా ఇచ్చి అండగా నిలిస్తే మహిళలు అద్భుతలు సాధిస్తారని మన స్ఫూర్తిగానమ్మినవైస్‌జగన్ ప్రభుత్వం అడుగడుగునావారినిప్రోత్సహిస్తూనే ఉందన్నారు స్వయం సహాయక సంఘల మహిళలకు తక్కువ వడ్డీకి రుణలు అందించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే దిశగా సహకరిస్తోంది. జగనన్న మహిళా మార్టులు, ఆహా క్యాంటిన్లు అర్బాన్ మార్కెట్‌లు విజయవంతం కావడంతో పట్టణ పేదరికనిర్మూలణ సంస్థ (మెప్మా )మరో ముందడుగు వేసింది.మెప్మా అధ్యర్యంలోఅనంతరంఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సురేష్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న మార్ట్, సెల్వర్ పాయింట్, అర్బన్ మార్కెట్, ఆహా క్యాంటిన్, మహిళా ప్రగతి యూనిట్ ఈ పంచాసూత్రాలను మహిళాలు పాటిం చాలని సభ్యు లకు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెప్మా అధికారులు సీఎం ఎం. గంగులయ్య,సిఓలురసులమ్మ ఉషారాణి ,టియల్ ఎఫ్ ఎస్ ఎల్ ఎం ఆర్పీలు, సంఘ సభ్యులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల చెల్లింపులో అంబవరం ప్రభాకర్ రెడ్డి కృషి అభినందనీయం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** సమగ్రశిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల చెల్లింపులో ఎపిసి(అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్) ఎ.ప్రభాకర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కడపలోని సమగ్రశిక్ష కార్యాలయం నందు వివిధ సమస్యలపై ఎపిసిని కలిసిన సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ,గత మూడు,నాలుగు నెలలుగా సమగ్రశిక్ష పథకం కింద రాష్ట్రంలోని ఎంఇవో ఆఫీసులు, స్కూల్ కాంప్లెక్స్ లు,కెజిబివిలు, సహిత విద్యాకేంద్రాలు,ఉన్నత పాఠశాలలు తదితర కార్యాలయాల యందు సిఆర్పీలు, సిఆర్టీలు, ఎంఐఎస్ లు,కంప్యూటర్ ఆపరేటర్లు, ఐఇఆర్టీలు, అకౌంటెంట్లుగా పని చేస్తున్న వారందరికీ జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, సంఘం పక్షాన ఎపిసి .ప్రభాకర్ రెడ్డిని కలిసి,వారి ఇబ్బందులను గురించి చర్చించిన వెంటనే స్పందిస్తూ,ప్రత్యేక చొరవ తీసుకుని,ఎపటికపుడు వచ్చిన బడ్జెట్ కు మిగులు నిధులు జోడించి, మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా జిల్లాలోని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ సెప్టెంబరు నెలాఖరు వరకు జీతాలు చెల్లించడం జరిగిందని తెలిపారు. మిగిలిన జిల్లాలలో మాత్రం రెండు, మూడు,నాలుగు నెలలుగా వేతనాలు అందక ఆ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనవుచున్నారన్నారు. కొందరైతే ఆత్మహత్యలకు సైతం పూనుకోవడం విచారకరమన్నారు. అదే విధంగా నాడు నేడు ద్వారా పాఠశాలలకు సరఫరా చేసిననీటిశుద్ధియంత్రాలు సక్రమంగా పనిచేయడం లేదని వాటిని మరమ్మత్తులు చేయించాలని, నిధుల కొరతతోరెండవదశనాడు నేడు పనులు ఆగిపోయాయని అటువంటి వాటికి నిధులు మంజూరు చేయాలని,ప్రహరీ గోడలు లేని పాఠశాలల నిధులు మంజూరుచేయాలని కోరా మన్నారు . స్పందించిన ఎపిసి రాష్ట్ర పథక సంచాలకుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.సుబ్బారెడ్డి,పి.ఖదీర్ భాష పాల్గొన్నారు.



## పంట నమోదు సామాజిక తనిఖీ

మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ పంట సాగుకు సంబంధించిన ఈక్రాప్ సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు వల్లూరు మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తెలిపారు, ఈ క్రాప్‌లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు ఈనెల 29వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు, రైతుల పేర్లు తప్పులు సర్వే నెంబరు విస్తీర్ణం పంట సాగు పద్ధతి తదితర వివరాల నమోదులో ఎక్కడైనా పొరపాటు జరిగిఉంటేసరిచేసుకునేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు, అందుకు ఇదివరకే నమోదైన ఈక్రాపుపంటనమోదురైతుల వివరాలను సామాజిక తనిఖీ లో భాగంగా అన్ని ఆర్ బి కే కేంద్రాల్లో ప్రదర్శిస్తామన్నారు, గ్రామ సభలు నిర్వహించి వాటిలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చునన్నారు,ఖరీఫ్2023ఈపంట నమోదు మండలంలోఅన్నిరకాలపంటసాగువిస్తీర్ణం 5634 ఎకరాలలో పంట నమోదు చేయడం జరిగింద న్నారు ఏవైనా అభ్యంతరాలు తర్వాత నవంబర్ 1న ఈ క్రాప్‌తుదిజాబితాను ఆర్.బి.కేలలో ప్రదర్శిస్తామన్నారు,లేబకాలోగ్రామసభ నిర్వహించినట్లు తెలిపారుగ్రామ వ్యవసాయ సహాయ కులు సునీల్, గ్రామ రెవెన్యూ అధికారి రైతులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

– సైబర్ క్రైమ్ అధికారి సయ్యద్ హుస్సేన్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ అధికారి సయ్యద్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో చోరీలు,దోపిడీలు జరిగేవని అయితే అవి ఎప్పుడో ఒకసారి జరిగేవన్నారు.ప్రస్తుతం ప్రతి నిముషం ఏదో ఒకచోట మనకు తెలియకుండానే మన డబ్బు సైబర్ క్రైమ్ ద్వారా చోరీ చెయ్యబడుతోందన్నారు.ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్లు అందరికీ అత్యవసరంగా మారిపొయ్యాయని వాటిలో మనం ఉపయోగించే వాట్సప్,ఫేస్ బుక్,ఇన్ స్టాగ్రామ్,టెలిగ్రామ్ తదితర అప్లికేషన్ల ద్వారా మన ద్వారా మన పూర్తి సమాచారం రాబట్టి మన సొమ్మును లూటీ చేస్తున్నారని మనం కనీస జాగ్రత్తలు తీసుకుంటే అటువంటి వారి బారినుండీ తప్పించుకోవచ్చునన్నారు.అవసరమైనంత వరకే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని, అనవసరలింకులకుదూరంగాఉండాలని సూచించారు.కార్యక్రమంలోసీఐ మహబూబ్ బాషా, ఎంఈఓరాజగోపాల్,చల్లపల్లి నరసింహా రెడ్డి, రామ్మూర్తి,అజయ్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాయన పల్లి గ్రామంలో గజ్జపూజ మహోత్సవం



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని నాయన పల్లి గ్రామంలోశుక్రవారంరాత్రి8గంటలనుండిగజ్జపూజకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురువు మున్నెల్లి ఓబులేసి తెలిపారు. మొదటగా కోలాటం నేర్చుకున్న మహిళలకుఒకప్రొద్దునుండివిచారణ గురువులైన రెవిడెంట్ ఫాదర్ జయరాజు స్వామి వారిచే దివ్యబలి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకుఒక్క ప్రొద్దు దీక్ష విరమణను చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపదేశి,ముండ్లపాటి,ప్రసాద్‌రావు,కోలాట బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదవాళ్లకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం

మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో పేదవాళ్ల ఆరోగ్యానికి అత్యంత రక్షణ కల్పిస్తుందని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానం నుండి పుట్టిన అద్భుత పథకం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారంపులివెందుల పట్టణం లో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం నగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్నందు జరిగిన మెడికల్ క్యాంప్‌లో భాగంగా నగరిగుట్ట - 402 మందికి పరీక్షలు చేసి వారికి మందులు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్ర మములో చైర్మన్ డా వి వరప్రసాద్ ,వైస్ చైర్మన్ వై ఎస్ మనోహర్ రెడ్డి ,హాఫీజుల్లాహ్ ,మునిసిపల్ వార్డ్ కౌన్సిలర్లు,రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి , కమిషనర్ నరసింహరెడ్డి,సానిటరీఇన్స్పెక్టర్‌మురళీధర్ఇందులో వివిధ రకాల జబ్బులకు సంబంధించినడాక్టర్‌లు, ఏఎన్ఎంలు,ఆశవర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,వార్డు వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

## పాఠశాల కుమ్యూజికల్ డెక్కువితరణ

**కాశినాయన,మేజర్‌న్యూస్ :**కాశి నాయన మండలంలోని మూలపల్లి ప్రాథమిక పాఠశాలకు ఇండియన్ రైల్వే ఉద్యోగి వెంకటరమణ మ్యూజికల్ డెక్కుస్పీకర్ను వితరణగాఅందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచారి తెలిపారు. ఆయనమాట్లాడుతూ తన శిష్యుడైన వెంకట రమణ తన వివాహ సందర్భంగా మూలపల్లి ప్రాథమిక పాఠశాలకు 5వేల రూపాయలు విలువచేసే మ్యూజికల్ డెక్కుస్పీకరు అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులువెంకటరమణకుపెళ్లిరోజుశుభాకాంక్షలు తెలిపారు.పాఠశాలకువిలువైనవస్తువులువితరణచేయడంపై రాష్ట్రపతి అవార్డుగ్రహీతదాదాపీర్,తెలుగుపండిట్‌జ్యోతిమహేష్‌కుమార్ హర్షంవ్యక్తంచేశారు.



## ఎన్సిసి విద్యార్థికి బెస్ట్ క్యాడర్ పథకం..



**కమలాపురం మేజర్ న్యూస్ :** స్థానిక డిగ్రీ కళాశాలఎన్సిసివిద్యార్థి పి.సుదర్శన్ నిజామాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి వి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ అండర్ ఆఫీసర్ పి.సుదర్శన్ చక్కటి ప్రదర్శన కనబరిచి బెస్ట్ క్యాడెట్‌గా పతకం సాధించడం మన కళాశాలకు గర్వకారణం అన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఎన్సిసి నందు చేరి సి సర్టిఫికెట్ సాధించాలని, తద్వారా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కళాశాల సహాయసహకారాలు ఉంటాయని అన్నారు విద్యార్థులు ఎన్సిసి లో చేరడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం పొందుతారని, పోలీసువంటి తదితర ఉద్యోగాల్లో సులువుగా రాణించగలరు అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సుదర్శన్ ను కళాశాల ప్రిన్సిపాల్ సి వి రాజగోపాల్ రెడ్డి మెడల్, ప్రశంసా పత్రంతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.పల్లా కృష్ణ , ఎన్సిసి లెఫ్ నెంట్ ప్రదీప్ కుమార్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

**కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.**

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలి : ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ స్థానిక పోలీసులను ఆదేశించారు. శనివారం సాయంత్రంపట్టణంలోసామాజిక సాధికార బస్సు యాత్ర సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో బందోబస్త్ ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పోలీస్ అధికారులతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు యాత్ర జరిగే వై.వి.ఆర్ కల్యాణ మండపం, రామేశ్వరం, ఉమేష్ చంద్ర సర్కిల్, గాంధీ రోడ్డు, విజయ్ కుమార్ సర్కిల్, రాజీవ్ సర్కిల్, పుట్టపర్తి సర్కిల్ వరకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బహిరంగసభ జరిగే పుట్టపర్తి సర్కిల్ వద్ద ఏర్పాటు చేయాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, జమ్మలమడుగు డి.ఎస్.పి నాగరాజు, ఏ.ఆర్ డి.ఎస్పీ రమణయ్య, ఎస్.బి ఇన్స్పెక్టర్ వెంకటకుమార్,పట్టణంలోనిసి.ఐ లు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి



బండ్లపై గ్రామంలో అధికారులతో మాట్లాడుతున్న డీఎల్డీవో లక్ష్మీపతి

**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని డిఎల్డివో లక్ష్మీపతి అన్నారు. నిమ్మనపల్లి మండలం బండ్లపై పర్యటనలో శుక్రవారం డివిజనల్‌డెవలప్మెంట్‌ఆఫీసర్ లక్ష్మీపతి బడి మానేసిన వారికోసం ఆరతీశారు. స్కూలు నిలిపేసిన విద్యార్థులు ఉంటే వెంటనే స్కూల్లో చేర్పించి ఏ విద్యార్థి విద్యనుకోల్పోకుండాచూడాలన్నారు. ఎంపీడీవో శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి మారప్ప, ఎంఈఓ పద్మావతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఆరోగ్యం

**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి మండలంలోని అద్దవారిపల్లి గ్రామపంచాయతీ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో గంగయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, వ్యాధి గ్రస్తులకు దాదాపు 150 మందికి 7 రకాల ఉచిత పరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన చికిత్సలు చేయించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలు వ్యాధిగ్రస్తులు ఎక్కడో హాస్పిటల్ కి వెళ్లి సుదూర ప్రాంతాల్లో అధిక ఖర్చులు వెచ్చించి వ్యాధి నిర్ధారణ కొరకు కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దకే వైద్యం అందించి, ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స చేయించడం ఎంతో గొప్ప వరమని ఇవన్నీ జరగాలంటే జగనన్నే రావాలని 2024లో జరుగు ఎన్నికలలో మళ్లీ వైసీపీకే ప్రజలు పట్టం కట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా లోక వర్ధన్, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ సర్పంచ్ గంగయ్య, మాజీ సహకార బ్యాంకు చైర్మన్ తిమ్మారెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ శ్రీకర్ రెడ్డి, వైద్యులు, వాలంటీర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ గంగయ్య

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

## సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తంబళ్లపల్లి నియోజకవర్గ పరిశీలకులు ఇరగం సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి ఆదేశాలతో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 9న తంబళ్లపల్లి నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలకు కలిగిన లబ్ధిని వివరించడం, ప్రజలకు మరింత చేరువ కావడమే ఈ బస్సు యాత్ర ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, సచివాలయకన్వీనర్లు,గృహసారథులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీపీపాగొండఖలీల్అహ్మద్, జిల్లా మహిళా విభాగంఅధ్యక్షురాలుఅనిత చక్రవర్తి, ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైస్ ఎంపీపీఖాదరవల్లి,మండలకోఆప్షన్‌సభ్యులు నాసిర్ వల్లి,మండలప్రత్యేకఆహ్వాని తులుఅరుణ కుమార్‌రెడ్డి,జిల్లాప్రచారకార్యదర్శి అయూబ్, సర్పంచులు, ఎంపీటీసీలు,గ్రామసచివాలయకన్వీనర్లు,గృహ సారథులు,వైసీపీనాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఘనంగా కట్టమీద గంగమ్మ విగ్రహ ప్రతిష్ట



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కదిరి నాధునికోట గ్రామ సమీపంలో కట్టమీద వెలిసిన గంగమ్మ విగ్రహ ప్రతిష్ట శుక్రవారం అంగరంగ వైభవంగా వేద పండితులచే విగ్రహ ప్రతిష్ట చేసి ఉదయం 5గంటలకుమూల విగ్రహ ప్రతిష్ట, గణపతి హెూమము,చండీ హెూమము, పంచామృత అభిషేకము, వస్త్రాలంకరణము, పుష్పాలంకరణము, అమ్మవారికి మహా నైవేద్యము,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వియోగము, భక్తులకు అన్నదాన కార్యక్రమం రాత్రి భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కదిరి నాధునికోట పరిసర గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి రాందాస్ చౌదరి సంఘీభావం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి,టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో వైకాపా ప్రభుత్వంపై పోరాటం మొదలుపెట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం నారావారిపల్లిలో జరిగిన నిజం గెలవాలి కార్యక్రమానికి జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి హాజరై తన సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ చట్టాలనుచుట్టాలుగాచేసుకొనిప్రతిపక్ష పార్టీ నాయకులను వేధించి,అక్రమ కేసులు బనాయించడం వైకాపా ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.టిడిపి - జనసేన పార్టీలు ఈ అరాచక వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపడానికి త్వరలోనే కార్యచరణ చేపడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ సనాఉల్లా, జిల్లా జాయింట్ సెక్రటరీ గజ్జల రెడ్డెప్ప,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,రూరల్ మండల జనరల్ సెక్రటరీ జక్కేపల్లి మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట మండల పరిధిలోని నారం రాజుపల్లి వద్దనున్న జవహర్ నవోదయలో వచ్చే విద్యా సంవత్సరానికి 9వ తరగతిలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.గీత తెలిపారు.ఉమ్మడికడపజిల్లాపరిధిలోనిప్రభుత్వ,గుర్తింపు పొందిన పాఠశాలలో8వతరగతివిద్యనభ్యసించేవిద్యార్థులు అర్హులని తెలియజేశారు. సెప్టెంబరు31వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు

## అసమానతలు లేని అభివృద్ధికోసం జరిగే బస్సు జాతను జయప్రదం చేయండి

– సిపిఎం.జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అసమానతలు లేని అభివృద్ధిప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగానిర్వహిస్తున్న ప్రజారక్షణ బెరీ బస్సుజాతాను బహిరంగసభలను జయప్రదం చేయాలని సిపిఎంజిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్, పిలుపునిచ్చారు,శుక్రవారం మైదుకూరులోని సుందరయ్య నగర్ నందు సిపిఎం మైదుకూరు మండల కార్యదర్శిషరీఫ్ అధ్యక్షతన సమావేశం జరిగింది, సందర్భంగ వారు మాట్లాడుతూ అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా3బస్సు జాతలను నిర్వహిస్తుందని, అందులో బాగంగా 30వ తేదీకర్నూల్ జిల్లా నుండి బయలు దేరినబస్సు జాత 31వతేదీ సాయంత్రం మైదుకూరు, 1వ తేదీ,ఉదయంబద్వేల్, మధ్యాహ్నం కడప, చేరుకుంటుందని ఈసందర్భంగా నిర్వహించే బహిరంగ సభలను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు,దేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కలవరపరుస్తున్నాయని ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించవలసిన కాలం వచ్చింది, భాగస్వాములు కావాలనికోరారు, రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తుంది ప్రత్యేక హెూదా పోలవరం ప్రాజెక్ట్ కడప ఉక్కు ఫ్యాక్టరీ లాంటి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదు, రాష్ట్ర ప్రజలను నిలువుగా మోసం చేసిన బిజెపి అంతటితో ఆగకుండా రాష్ట్ర పారిశ్రామక అభివృద్ధికి గుండెకాయ లాంటిది విశాఖ ఉక్కును తెగ నమ్మడానికి తయారైంది, కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ను తెచ్చింది, విద్య వైద్యం ప్రైవేటుకరించడం వల్ల సామాన్య మదర్ తరగతి ప్రజానీకానికి భారంగా మారాయి, ప్రభుత్వ రంగాన్ని ప్రజల ఆస్తులని ఆదాని అంబానీ దోచిపెడుతుంది, విద్యుత్ మీటర్ పేర్లతో మోటర్లకు మీటర్లు పేర్లతో ఆస్తి పన్ను నుంచి చెత్త పన్ను వరకు అనేక భారాలు మోపుతుంది, ప్రభుత్వ విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మించాలని పూర్తి చేయడం చేతకాక వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు జపం చేస్తుంది, అంగన్వాడిలకు, ఆశాలకు, కాంట్రాక్ట్, ఔట్స్ సోర్సింగ్ ఉద్యోగులకు చేసిన వాగ్దానాన్ని గాలికి ఎగిరిపోయాయి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను రాష్ట్రాన్ని పూర్తిగా గాలి వదిలేస్తాయి, ప్రమాదంలో పడిన మన రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలని సామాన్య ప్రజలకు నిజమైన ఊరట లభించాలని ప్రజలే ఐక్యంగా కదలాలి, అప్పుడే మన హక్కులను కాపాడుకోగలం గతంలో చేసిన ఉద్యమాల ఫలితంగా అనేక ఫలితాలు సాధించారు ఇప్పుడు మళ్లీ అటువంటి మరో మహెూద్యమం కోసం సిపిఐ (ఎం) ప్రజారక్షణ బేరి జాతనుబహిరంగ సభలను జయప్రదంచేయాలనితెలియజేశారు, ఈ సమావేశంలోసిపిఎంజిల్లాకార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్,జిల్లా కమిటీ సభ్యులు.వి.అన్వేష్, సత్యం బి.మఠం మండల కార్యదర్శి గోవింద్, కాజీపేట సీనియర్‌నాయకులు,వెంకటసుబ్బయ్య. గురయ్య, రాహుల్, లక్షుమయ్య, బాలరాజు, సుధాకర్, జహ,రాజ,పోలయ్య,తామస్, ఇమామ్ పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలను సందర్శించిన స్విట్జర్లాండ్ రెడ్స్ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)ను శుక్రవారం స్విట్జర్లాండులోని హెచ్ఈఐజి విడీ ఇనిస్టిట్యూషనులోని రీకాన్ఫిగరబుల్ అండ్ ఎంబెడెడ్ డిజిటల్ సిస్టమ్స్ (రెడ్స్) ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్ సెడ్రిక్ బోర్నాండ్ సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.కళాశాలలో ఏర్పాటు చేసిన అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎంబెడెడ్ సిస్టంలో జరుగుతున్నపరి శోధనల గురుంచి వివరించడం జరిగింది.ఆయన మాట్లాడుతూ మనకు ఎంబెడెడ్ సిస్టం నందు అనేక పరిశోధనలతో రోజురోజుకు టెక్నాలజీ మెరుగు పడుతున్నదని, వీటి గురించి విద్యార్థులకు మనం ఎప్పటికి అప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలని ఆయన అన్నారు.ప్రపంచం మరింత డిజిటల్‌గా,కనెక్ట్ చేయబడి,ఆటోమేటెడ్‌గా మారుతోంది అని,అయితే ఇది సాధ్యమయ్యేది ఎంబెడెడ్ సిస్టమ్స్ ద్వారానేనన్నారు.ఆధునిక జీవితంలోని ప్రతి భాగంలో ఎంబెడెడ్ సిస్టమ్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు.ఎటిఎం యంత్రాలు, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్),ఫిట్‌నెస్ ట్రాకర్స్,టెలివిజన్,గృహ థర్మో స్టాట్లు,మెడికల్ డెవిస్స్ మొదలైనవి అన్ని కూడా ఎంబెడెడ్ సిస్టమ్స్ ద్వారానేన న్నారు.ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకుఅందుబాటులోఉన్నఉద్యోగాల సంఖ్య 2028నాటికి 20%పెరుగుతుందని ఆయన అన్నారు.ఎంబెడెడ్ సిస్టమ్స్ మార్కెట్ రాబోయే కొద్ది సంవత్సరాలలో గణనీయంగా వృద్ధి చెందుతుందని విద్యార్థులకు వీటి గురించి తెలియజేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,డీన్ గౌతమ్ చక్రబర్తి,సీనియర్ మేనేజర్ విజయ లక్ష్మి పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ప్రజల సమస్యలను పరిశీలించాలి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎస్సీ ఎస్టీల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు శుక్రవారం ఆయన జమ్మలమడుగుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి జమ్మలమడుగు సమస్యలు తీసుకెళ్లిన బిజెపి నాయకులు జమ్మలమడుగు ఎంపీడీవో సభా భవనంలో కలెక్టర్ విజయరామరాజు అధ్యక్షతన జరిగిన జగన్ అన్నకు చెబుదాం కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల ఆంజ నేయులు ఆధ్వర్యంలో పలు సమస్యలపై కలెక్టర్ విజయరామరాజుకి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి యస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణం లోని ఎరుకల కాలనీ మహిళల జీవనోపాధి కోసం ఆర్.ఓ.ఎఫ్. ఆర్ లేదా అసైన్మెంట్ కమిటీ ద్వారా డీకేటి భూములు మంజూరు చేయాలని, వారి ఉపాధి కోసం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. ట్రైకార్ కిందబ్యాంక్‌రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని, అదే విధంగా ఉపాధి హామీ జాబ్ కార్డు మంజూరు చేయాలని కోరారు. గూడెంచెరువు ఎనిమిదవ వార్డు మెంబర్ మంచాల సునీత తన వార్డు లో సిమెంట్ రోడ్లు, విద్యుత్ స్థంబాలు, త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలనీ వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా నాయకురాలు నాగస్వరం గోవిందమ్మ ,నాసరి అరుణమ్మ , విజయమ్మ,కందుల లక్ష్మమ్మ, మైనార్టీ మోర్చా నాయకులు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# అమృత కలశ యాత్రను ఆశీర్వదించండి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** అమృత కలశ యాత్రను ఆశీర్వదించాలని కడప నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి మణికంఠ, పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవా సమితి వారు కోరారు. వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టిని ఢిల్లీకి తీసుకెళ్లేందుకు నరంజామ సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా మణికంఠ, మాట్లాడుతూ అమృత్ మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పవిత్రమైన 66 అమృత కలశాలను సేకరించామన్నారు.ఈ సేకరించిన అమృత కలశాలను శుక్రవారం ఉమ్మడి కడప జిల్లా నుండి విజయవాడ ప్రత్యేక రైలు లో తీసుకెళ్లుతున్నట్లు, ఈ రైలు ను విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “మేరీ మాతీ మేరా దేశ్” ప్రచారం 9 ఆగస్టు 2023 నుండి ‘ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్’ యొక్క ముగింపు కార్యక్రమంగా ఊహించబడింది . దేశం కోసం అత్యున్నత త్యాగం చేసిన వీర, వీరాంగులకు నివాళి.“మేరీ మాతీ మేరా దేశ్” భారతదేశం యొక్క నేల మరియు పరాక్రమం యొక్క ఏకీకృత వేడుకను ఊహించింది, ఇది దేశం యొక్క స్వేచ్ఛ మరియు పురోగతి యొక్క ప్రయాణాన్ని గుర్తు చేస్తుంది. భూమితో అనుసంధానం చేయడం ద్వారా మరియు మన వీరులను గౌరవించడం ద్వారా, ఈ కార్యక్రమం జాతీయ అహంకార భావాన్ని కలిగిస్తుంది మరియు భారతదేశం యొక్క ప్రతిష్టాత్మకమైన వారసత్వాన్ని రక్షించడానికి భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుంది.ఈ ప్రచారం దేశవ్యాప్తంగా పంచాయతీ/గ్రామం, బ్లాక్, పట్టణ స్థానిక సంస్థ, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో నిర్వహించబడే అనేక కార్యకలాపాలు మరియు వేడుకలను కలిగి ఉంటుంది:శిలాఫలకం (స్మారక చిహ్నం) అంకితం అత్యున్నత త్యాగం చేసిన ధైర్యవంతులందరికీ (వీర్లు వీరాంగనలు) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం కార్యక్రమం యొక్క ప్రాథమిక అంశం. శిలాఫలకంపై, ధైర్యవంతుల పేర్లను చెక్కాలి. వీరిలో స్వాతంత్ర్య సమరయోధులు, రక్షణ సిబ్బంది, కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన రాష్ట్ర పోలీసులు ఉంటారు. శిలాఫలకం స్థానికంగా పంచాయతీలు/ గ్రామాలు అలాగే పట్టణ ప్రాంతాలలో–అమృత్ సరోవర్స్ లేదా స్థానిక పాఠశాలలు లేదా ఇతర ప్రముఖ ప్రదేశాలకు సమీపంలో నిర్మించబడాలి.‘పంచ ప్రాణ్’ ప్రతిజ్ఞస్మారక స్థలంలో, ప్రజలు గౌరవనీయులైన ప్రధానమంత్రి పంచప్రాణ్‌ను కప్పి, దేశం పట్ల తమ నిబద్ధతను ధృవీకరిస్తూ గంభీ రమైన ప్రతిజ్ఞ చేస్తారు. ప్రతిజ్ఞ క్రింద ఇవ్వబడింది:మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము:2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చేసి, స్వావలంబనగా మార్చండి.వలసవాద మనస్తత్వం యొక్క ఏదైనా జాడను తొలగించండి.మన వారసత్వాన్ని సెలబ్రేట్ చేసుకోండి.ఐక్యతను బలోపేతం చేసి దేశాన్ని రక్షించేవారినిగౌరవించండి.పౌరునివిధులను నిర్వర్తించండి.

# 38వ డివిజన్లో 50 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరిక



**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని 38 వ డివిజన్లో 50 కుటుంబాలు కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు అలంకాను పల్లె లక్ష్మి రెడ్డి మన్మోహన్ రెడ్డి లా ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకు న్నారు ముందుగా అల్మాస్ పేట సర్కిల్ నుండి విస్తృతంగా పర్యటన చేస్తూ ప్రజలందరికీ నారా చంద్రబాబు నాయుడు పైన పెట్టిన అక్రమ కేసుల మరియు అరెస్ట్ పైన, బాబు సూరిటి - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వారు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా, అన్యాయంగా ఎటువంటి ఆధారాలు లేకపోయినా ఎఫ్ఐఆర్లో ఆయన పేరు లేకపోయినా ఎన్నో కుట్రలు పొంది ఆయనను అనవసరంగా జైల్లో నిర్బంధించి ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా మరియు ఆయన మానసికంగా శారీరకంగా కుంగి కుషించి పోయేలా ఆయనను గత 50 నుండి రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించడం జరిగినది ఆయన ఆరోగ్యం రాను రాను చాలా ఇబ్బందికరంగా మారుతుంది అని వారి కుటుంబ సభ్యులు చెప్పిన వినకుండా ఆయనకు మెరుగైన వైద్యం అవసరం అని చెప్పి డాక్టర్లు చెబుతున్నా ఈ వైసిపి గవర్నమెంట్ దాన్ని పట్టించుకోకుండా ఆయనను జైల్లోనే హతమార్చే విధంగా కుట్రలు పొందుతున్నారు అని చెప్పి ఏది ఏమైనా మా నాయకుడు పైన ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ఇబ్బందులు పెట్టినా అతి త్వరలోనే ఆయన ఈ కేసులన్నిటిని జయించుకొని కడిగిన ముత్యము వలె బయటికి తిరిగి వస్తానని చెప్పి తెలియజేయడం జరిగినది ఆయన బయటికి వచ్చిన వెంటనే ప్రజా పాలనలో కొనసాగి ప్రజలందరికి చేరువై మళ్లీ ఈ వైసిపి ప్రభుత్వం ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పి మళ్లీ మా నాయకులు నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి కావడం తథ్యం అని చెప్పి ఖబర్దార్ జగన్మోహన్ రెడ్డి అని గట్టిగా హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శంకర్ రెడ్డి , 38 వ డివిజన్ ఇంచార్జ ఆదిల్ ,మాజీ కార్పొరేటర్ జాకీర్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపి టీ సి పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీన్ , పల్లె సుధాకర్ రెడ్డి, కొండయపల్లి ఇప్పర్ల నాగేంద్ర నాయుడు , 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఉక్కయ్య పల్లె రాజన్న యాదవ్ ,రవిశంకర్ యాదవ్ , నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఐవారయ్య యాదవ్ , మురళి యాదవ్ , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కో వేలకుంట్ల శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మాజీ నగర మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి , అరుణ, బీదోళ్ళస్వర్ణలత, తాటి గిరి నిర్మల, 47 వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, రాయల్ కరిముల్లా, 39వ డివిజన్ ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, మాజీ కౌన్సిలర్ టైలర్ శీను, పుట్లం పల్లె మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీమోహన్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏలియా, తెలుగు యువత యువ నాయకుడు సురేష్, బచ్చం పల్లె చెన్నారెడ్డి, బచ్చం పల్లె లక్ష్మి రెడ్డి, భువన నిర్మాణ కార్మిక అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి , జన్మభూమి కమిటీ మాజీ నెంబర్ జాకీర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాబా,38వ డివిజన్లోని ముస్లిం మైనార్టీ నాయకులు...ఎజాస్, గౌస్ పీరు, మహమ్మద్ అలీ, సోహెల్ ,వసీం, జాకీర్ భాష, ఆయాజ్ భాష, మహమ్మద్, గౌస్ సాహెబ్, షబ్బీర్, అబ్దుల్లా, గౌస్ రహమతుల్లా, మహమ్మద్ షరీఫ్, షేక్ మస్తాన్ వల్లి, షేక్ కరీముల్లా పటాన్ నజీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు ....38వ డివిజన్లో ఆదిల్ ఆధ్వర్యంలో యానాది కాలనీలోని... దాదాపు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరికతెలుగుదేశం పార్టీలో చేరిన కుటుంబాలకు అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ అండగ ఉంటుందని చెప్పడం జరిగింది.రవి ,లచ్చుమయ్య, చిన్న అంకమ్మ, లక్ష్మి, తిరుపాలమ్మ, శివ,నాగేంద్ర,అంజలి,అక్కమ్మ, అంజమ్మ, సుబ్బమ్మ, విజయశాంతి, రామాంజనేయులు, జంగయ్య, గంగయ్య, మంగమ్మ, అంకయ్య, తిరుపాలు, అనసూయమ్మ, బసవయ్య, రాముడు, ప్రసాదు, వెంకటరమణ, మల్లీ, శీను, శివమ్మ, శివయ్య, రాజమ్మ, రాజ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, నర్సమ్మ, పార్వతమ్మ, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు, కడప నగర నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్ఐ దాడి చేశాడని రియల్ ఎస్టేట్ వ్యాపారి ఫిర్యాదు

రియల్ ఎస్టేట్ వ్యాపారి నల్లబెల్లె వెంకటరాముడు..




**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం మార్కెట్ యార్డు సమీపంలో ఓ హోటల్లో భోజనానికి వెళ్లిన తనపై ఎస్ఐ జీవన్ రెడ్డి దాడి చేశాడని రియల్ ఎస్టేట్ వ్యాపారి నల్లబల్లె వెంకటరాముడు(రవి) శుక్రవారం స్థానిక ఎస్సై హృశికేశవరెడ్డినికి ఫిర్యాదు చేశారు, అనంతరం విలేకరులతో బాధితుడు మాట్లాడుతూ ఏలూరు రామచంద్రారెడ్డి ప్రకాశం జిల్లా గుబ్బారు గ్రామానికి చెందిన అతనితో తాను భాగస్వామిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారమనీ వ్యాపార నిమిత్తం బ్లాంక్ చెక్కులపై సంతకాలు చేయించుకుని ఆ చెక్కులను తన వాటా కింద వేసి తిరిగి మళ్లీ కంపెనీ పేరుతో వారే విత్ డ్రా చేసుకునేవారని వాపోయారు ఇలా దాదాపు 6 కోట్ల ఆస్తులు పోగొట్టుకొన్నానని వ్యాపార అవసరాలకు కంపెనీ కోసం అకౌంట్ ఓపెన్ చేపించి దాదాపు 200 చెక్కులపై సంతకాలు తీసుకొని వాటితో నాపై చెక్ బౌన్స్ కేసులు వేసి నన్ను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. భాగస్వాములు ఇబ్బందులు పెట్టడం ఒక ఎత్తైతే వారికి ఎస్కార్ట్ గా వస్తున్నానని ఎస్ఐ జీవన్ రెడ్డి కోర్టుకు వాయిదా ఉన్నప్పుడల్లా వచ్చి బెదిరిస్తున్నాడని అన్నారు. వారంలో రెండుసార్లు ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్లో సంతకాలు పెట్టవలసి ఉన్న పోలీసు పలుకుబడితో వారు రాకుండానే జీవన్ రెడ్డి మేనేజ్ చేశారని ఆరోపించారు, వాయిదా ఉన్న ప్రతిసారి ఎస్ఐ జీవన్ రెడ్డి కోర్టుకు వచ్చి బెదిరించేవాడని ఇలా రెండు మూడు వాయిదాలకు రాకుండా చేశారని శుక్రవారం వాయిదాకు రాగా ఏకంగా దాడి చేసి మీరు ఏమైనా అనుకుంటున్నారేమో మాతో పెట్టుకుంటే ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించాడని ఆయన తెలిపారు. ఎస్ఐ జీవన్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారి రామచంద్రారెడ్డిలతో తనకు ప్రాణహాని ఉందంటూ తనను కాపాడాలని వేడుకొన్నారు, శుక్రవారం స్థానిక కమలాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై హృశికేశవరెడ్డి మాట్లాడుతూ తనపై దాడి చేశారని రాతపూర్వకంగా ఇచ్చాడని విచారించి కేసు నమోదు చేస్తామన్నారు..

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని 35వ వార్డు కౌన్సిలర్ ఎస్.వి.రమణ కితాబునిచ్చారు.శుక్రవారం స్థానిక వివేకానంద మున్సిపల్ పాఠశాల నందు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు స్వీట్ బాక్స్ లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ ఎస్.వి.రమణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారికి వేతనాలు పెంచడంతోపాటు,కావాల్సిన పరికరాలను అందజేస్తున్నారన్నారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుధ్య పనులు నిర్వహించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించారని కొనియాడారు.ఇందులో భాగంగా ఎస్.వి.రమణను వర్రి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకున్నారు.



# మట్టిని సేకరించిన కలశాలతో ఢిల్లీలో జరిగే అమృతవనం కార్యక్రమానికి పయనం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు భారతీయ జనతా పార్టీ మైదుకూరుఅసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడుఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు నరేంద్ర మోడీ ఢిల్లీలో అమృతవనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికిఇంటిఇంటినుంచి మట్టి సేకరించి అమృతం వనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముందుండి మైదుకూరు అసెంబ్లీలో నడిపించిన మైదుకూరుఅసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు , మైదుకూరు అసెంబ్లీ నుంచి వెళ్తున్న మైదుకూరు మండల అధ్యక్షులు రామిశెట్టి రామకృష్ణ, నోటి వెంకటేశ్వర రెడ్డి, శ్రీయపు రెడ్డి శివరామలక్ష్మి రెడ్డి వీరిని మైదుకూరు పార్టీ కార్యాలయం నందు సత్కరించి పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీతో సాగనంపారు. ఈ కార్యక్ర మంలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి , చాపాడు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, చాపాడు మండల ప్రధాన కార్యదర్శి చిన్న గోపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా పత్రా సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయండి

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్



**వేముల మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం ఉదయం అనగా రేపు ఏర్పాటు చేస్తున్న ప్రకాశం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం ను ప్రతి ఒక్క పత్రా కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ శుక్రవారం సాయంకాలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం ప్రకాశం జిల్లా కొమరోలు నందు ఉన్నటువంటి యం.ఎస్.రెస్టారెంట్ %ఁ% రెసిడెన్సీ నందు ఉదయం 10 గంటలకు ప్రకాశం జిల్లా పత్రా సంక్షేమ సంఘం సమావేశం రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు అధ్వర్యంలో సమావేశం జరుగుతుంది అని ,ఈ సమావేశం నందు నూతన జిల్లా కమిటీ ఎన్నిక ఉంటుంది అని అన్నారు,అనంతరం మధ్యాహ్నం భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని .కావున ప్రతి ఒక్క పత్రా కులస్థులు పాల్గొని ప్రకాశం జిల్లా ఆత్మీయ సమావేశం ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం సంఘం రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,వివిధ జిల్లా ల అధ్యక్షులు నాయకులు కూడా పాల్గొంటారు అని అన్నారు.

# ఎత్తిపోతల పథకాలు ఎత్తిపోకుండా చూడండి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** మెట్టభూముల్లో పంటలు పండించే రైతులకు ఏడాదికి కనీసం ఒక పంటకైనా నీటిని అందించాలనే సదుద్దేశ్యంతో నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉమ్మడి కడపజిల్లాలో వందల కోట్లరూపాయిలు ఖర్చుపెట్టి సుమారు 35 ఎత్తిపోతల పథకాలు ఏర్పాటుచేసి వేలాది ఎకరాల పంటలకు నీరందిస్తే, ఈ నాలుగేళ్ళలో నిర్వహణలో నిర్లక్ష్యం, నిధుల లేమితో నిస్సహాయస్థితిలో అధికార యంత్రాగంతో దాదాపు 28 ఎత్తిపోతల పథకాలు మరుగున పడిపోతున్నందున ఈ ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకుని వీటికి పూర్వవైభవం తీసుకురావాలని, అలాగే అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేసిన మన నాయకుడు, చంద్రబాబునాయుడుసంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా బయటకి రావాలని పట్టణ నందమూరి యువసేవాసమితి చేపట్టిన నిరసనదీక్షలలో వరుసగా 48వరోజు మండల పరిధిలోని కామ నూరు-2 ఎత్తిపోతల పథకం వద్ద బాబు తోనే మేము అంటూ ప్ల కార్డులు(ప్రకటనా పత్రాలు)తో ఆయనకు సంఘీభావంతెలిపినయీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్ఛార్జ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునా యుడు, కడప పార్లమెంటరీ ఎస్సీసెల్‌కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.మల్లికార్జున, నందమూరి యువసేవాసమితి కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ పాల్గొన్నారు.